క్లుప్తంగా

రెస్టారెంట్ ప్రారంభం



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, వ్యవస్థాపకుడు పొడాల సతీశ్, నారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం ట్రస్టు ఏర్పాటు చేస్తాం



ఆలయ కమిటీ సమావేశం

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయం ఆధ్వర్యంలో త్వరలో అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన ట్రస్టు ఏర్పాటు చేస్తామని ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేశ్ తెలిపారు. ఆదివారం ఆలయ కమిటీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఆలయ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా విరాళం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షుడు లేరని, ఫౌండర్, చైర్మన్ లేరని అందరూ సమానమేనని, ఏ కార్యక్రమం జరిగినా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఆలయం గురించి ఎవరైనా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు బొడిగె వెంకన్న, ఎన్నం మునీందర్, మునిగాల సుధాకర్‌గౌడ్, ఎలిగేటి రాములు, కార్యదర్శి విజేందర్‌రెడ్డి, సభ్యులు మామిడాల నిరంజన్, కటుకం మహేశ్, కత్తి రమేశ్, మేడి మల్లేశం, చెట్‌పల్లి దామోదర్, మాచర్ల శ్రీనివాస్, బత్తిని ప్రశాంత్, గుర్రం సమర్‌రెడ్డి, కొత్తూరి శంకర్ పాల్గొన్నారు.

అర్చకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



మాట్లాడుతున్న తిరునగరి వెంకట్రాద్రిస్వామి

హుజూరాబాద్: అర్చకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ధూపదీప నైవేద్య అర్చకుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరునగరి వెంకటాద్రి స్వామి కోరారు. ఆదివారం పట్టణంలోని శ్రీవాసవి కన్యాకపరమేశ్వరి దేవాలయంలో మండల స్థాయి అర్చకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అర్చకులను ఆదుకున్నట్టే.. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అర్చకులను ఆదుకోవాలని, అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం అర్చక సంఘం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బస్మాని శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా కాయకంటి రాజేశ్, ఉపాధ్యక్షుడిగా నందనం జగదీశ్వర్, సహాయ కార్యదర్శిగా కోటగిరి ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా తనుగుల రామకృష్ణశర్మ, గౌరవ అధ్యక్షుడిగా పందిళ్ల చంద్రశేఖర్‌శర్మ, గౌరవ సలహాదారుడిగా శిష్టెట్ల పాపయ్య శర్మ, వానమామలై లలిత్, కార్యవర్గ సభ్యులుగా దామెర వెంకటేశ్వరాచార్యులు, శిష్టెట్ల వరుణ్ శర్మ, బింగి లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పరామర్శ

సైదాపూర్: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ భర్త బొడిగె గాలన్న ఇటీవల మృతి చెందారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సర్వాయిపేట శివాలయం అర్చకుడు కుమారస్వామి మృతి చెందడంతో ఎంపీ నివాళి అర్పించారు. సర్పంచులు రమణారెడ్డి, పద్మజ, ఐలయ్య, ఎంపీటీసీ మల్లేశం, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పాఠశాలల మూత.. విద్యార్థుల వెత



బొల్లోనిపల్లెలో నిరుపయోగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

- 2012–13లో 8, గతేడాది రెండు
- చాలా వరకు నిరుపయోగంగా, పశువుల పాకలుగా వినియోగం
- ప్రైవేటు స్కూళ్లకు పరుగులు
- సర్కారు బడుల్లోని వసతులు ప్రజలకు వివరిస్తే విద్యార్థుల సంఖ్యపెరిగే అవకాశం
- వచ్చే ఏడాది మూడు పాఠశాలలు తెరుచుకునేలా చర్యలు

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యార్థులు లేక పది ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిరుపయోగంగా మారింది. లక్షలు వెచ్చించి నిర్మించిన పాఠశాల భవనాలు, విద్యుత్ సౌకర్యం, మూత్రశాలలు, తాగునీరు, ఇతరత్రా సౌకర్యాలు వాడుకోలేని పరిస్థితి నెలకొంది. స్థానిక ప్రజాప్రతినిధులు సహాయ సహకార లోపాల వల్ల నేడు ప్రభుత్వ ఆస్తులు నిరుపయోగంగా మారాయి. పెద్దమ్మపల్లి, బంజేరుపల్లి, బందారుపల్లి, గునుకులపల్లి, నర్సింహులపల్లి, అంటకాలపల్లి, అరకాలపల్లి, ఎస్సీకాలనీ ఇందుర్తి ప్రాథమిక పాఠశాలలు 2012–13 విద్యా సంవత్సరంలో విద్యార్థులు లేక మూత పడ్డాయి. అప్పటి ప్రభుత్వం నిబంధనల ప్రకారం రేషనలైజేషన్‌లో 11 మంది విద్యార్థులకు లోబడి ఉన్న పాఠశాలలను మూసేయాలని ఆదేశాలు జారీచేయడంతో ఎనిమిది మూతపడ్డాయి. 2022–23వ సంవత్సరంలో బొల్లోనిపల్లె, బరిగెలపల్లె ప్రాథమిక పాఠశాలలు కూడా విద్యార్థులు లేక మూత పడ్డాయి. ఎనిమిది పాఠశాలలు మూతపడగా అందులో పనిచేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రేషనలైజేషన్‌లో ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లారు. బొల్లోనిపల్లె పాఠశాలకు నవాబుపేట్ ప్రభుత్వ పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించారు. కొంతకాలం పనిచేసిన తరువాత అవి మూతపడ్డాయి. బరిగెలపల్లె పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులను చిన్నములకనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు డిప్యూటేషన్ మీద పంపించారు. మూతపడిన పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండిన కార్మికులు, స్కావెంజర్లు ఉపాధి కోల్పోయారు. ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలువురి జీవనోపాధికి దెబ్బవచ్చిందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

లక్షలు వెచ్చించినా నిరుపయోగం

మూతపడిన అరకాలపల్లె, అంటకాలపల్లె, నర్సింహులపల్లె పాఠశాలలను స్థానిక రైతులు తమ పశువులకు పాకలుగా మార్చారు. పశువుల పాకలుగా ప్రభుత్వ పాఠశాలలు అని పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చాయి. మరికొన్ని గ్రామాల్లో శిథిలావస్థకు చేరాయి. లక్షలు వెచ్చించి నిర్మించిన పాఠశాలలు నేడు నిరుపయోగంగా మారడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దంపడుతున్నాయి. గ్రామాల్లోని పాఠశాలల్లో చదవాల్సిన విద్యార్థులు పట్టణ, మండల కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. ఆటో, ప్రయివేటు బస్సుల్లో నర్సరీ నుంచి చదువుతున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలను కాదని వేలు ఖర్చుచేస్తూ పిల్లలను ప్రైవేటు బడులకు పంపించడం ఎంతవరకు సమంజసమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దుస్థితికి కారణం పాలకులేనని పలువురు ఆరోపిస్తున్నారు.

అవగాహన కల్పించాలి

ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురి అభిప్రాయం. ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలపై ప్రజలకు వివరిస్తేనే రాబోయే రోజుల్లో మరిన్ని పాఠశాలలు మూతపడవని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. నిష్ణాతులైన టీచర్లు బోధించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ప్రాథమిక స్థాయి నుంచి తెలుగుతో పాటు ఇంగ్లిష్‌మీడియంలో బోధించాలి ఆదిశగా స్థానికంగా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు కృషి చేయాలి.

చర్యలు తీసుకుంటాం



గునుకులపల్లె, బొల్లోనిపల్లె, బరిగెలపల్లె పాఠశాలల్లోని సౌకర్యాలతో పాటు ఇతర వివరాలను ప్రభుత్వానికి పంపాం. వచ్చే విద్యా సంవత్సరం మూడు పాఠశాలలను తెరిపించేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే 2012–13వ సంవత్సరంలో ఎనిమిది పాఠశాలలను రేషనలైజేషన్‌లో భాగంగా ప్రభుత్వ నిబంధనల మేరకు పదకొండు మంది విద్యార్థులకు లోబడి ఉన్నందున్న అప్పటి ప్రభుత్వం పాఠశాలలను మూసివేసింది.

– శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ, చిగురుమామిడి

ఓటరు నమోదు కేంద్రం తనిఖీ



ఓటర్ నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్ భిక్షపతి

గంగాధర: మండలంలోని కురిక్యాల గ్రామంలో ఓటరు నమోదు కేంద్రాన్ని ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయి తనిఖీ చేశారు. ఓటరు నమోదు, ఇతర అంశాలను బీఎల్‌వోలకు వివరించారు. మధురానగర్‌లోని 36వ పోలింగ్ బూత్‌లోని కురిక్యాల గ్రామానికి చెందిన వంద మంది ఓటర్ల పేర్లను 34 పోలింగ్ బూత్‌లో నమోదు చేయాలని సూచించారు.

మానకొండూర్: 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రాజు అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు సెంటర్‌ను ఆదివారం పరిశీలించారు. దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులు, తొలగింపు విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని బీఎల్ఓలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్, బీఎల్ఓలు కె.అరుణ. నిర్మల, సెక్రటరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలో ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ అనుపమ పరిశీలించారు. 18 ఏళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. బీఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భిక్షపతి అన్నారు. మండల కేంద్రం లో ఆదివారం చేపట్టిన ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. 18 ఏళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, సోమవారం వరకు చివరి అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమం లోకారోబార్ మాధవరావు, బీఎల్‌వోలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



నగదు అందజేస్తున్న శ్రీనాథ్‌రెడ్డి



బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

గన్నేరువరం: యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా మండలంలోని గునుకులకొండాపూర్, గుండ్లపల్లి గ్రామాల యువతకు ఆదివారం క్రికెట్ కిట్ కోసం వేర్వేరుగా రూ.10 వేల చొప్పున అందజేశారు. యువత క్రీడలతోపాటు సమాజసేవలో ముందు ఉండాలని, గ్రామాల్లోని సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేసి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. యువత లక్ష్యం నిర్ధారించికొని ముందుకు సాగాలన్నారు. యువత అభివృద్ధికి తన సహకారం ఉంటుందని తెలిపారు.

క్రీడలతో స్నేహ భావం పెంపు

తిమ్మాపూర్: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, యువత క్రీడల్లో పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటాలని పొరండ్ల సర్పంచ్, ఎంపీటీసీలు రెడ్డి త్రివేణి, చింతల రజిత అన్నారు. మండలంలోని పొరండ్లలో ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, గెలుపోటములు సహజమని సూచించారు. శనివారం అనారోగ్యంతో మృతి చెందిన పిల్లి కుమార్ కుటుంబానికి విజేత మహేశ్‌టీం రూ.3వేల ప్రైజ్‌మనీ అందించారు. గ్రామానికి చెందిన విజేత టీంతో పాటు క్రికెట్ పోటీలు నిర్వహించిన నీలం ఓదెలును క్రీడాకారులు, తదితరులు అభినందించారు. కార్యక్రమంలో మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్, నాయకులు రెడ్డి తిరుపతి, లక్ష్మారెడ్డి, కిన్నెర సతీశ్,కుమార్, గడ్డం కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రజాభవన్‌గా నామకరణం



ముస్తాబైన కార్యాలయం

తిమ్మాపూర్: మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించబోతున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతారని పేర్కొన్నారు. 2019లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అప్పటి మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా మొదటిసారిగా క్యాంపు కార్యాలయం ప్రారంభించారు. ప్రస్తుతం కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మొదటిసారి క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ జెండా ఎగరనుంది. ఈమేరకు క్యాంపు కార్యాలయం ముస్తాబు చేశామని, కార్యాలయానికి ప్రజాభవన్‌గా నామకరణం చేయనున్నామని తెలిపారు. సోమవారం నుంచి ప్రజాభవన్‌లో కవ్వంపల్లి అందుబాటులో ఉంటారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వెల్లడించారు.

శుభకార్యాల్లో పాల్గొన్న మంత్రి 'పొన్నం'

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హాజరయ్యారు. ఆదివారం ఉదయం గ్రామానికి చేరుకుని ఆశీర్వదించారు. అనంతరం గ్రామానికి చెందిన గ్రామ యూత్ అధ్యక్షుడు ఠాకూర్ రానా ప్రతాప్‌సింగ్ కుమారుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రి వెంట జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్, సింగిల్‌విండో డైరెక్టర్ కూతురు రవీందర్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించాలి

రామడుగు: మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించాలని రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని వెలిచాల గ్రామ పరిధిలోని గుడ్డేలుగులపల్లి గ్రామంలో ఆదివారం మున్నూరుకాపుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల సరోజనప్రభాకర్ రావు, జడ్పీటీసీ మార్కొండ లక్ష్మీకిష్టారెడ్డి, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావును సంఘం పాలకవర్గం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు కమిటీ సభ్యుడు వీర్ల సంజీవరావు, మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, మాజీ సర్పంచ్‌లు రవీందర్‌రావు, కాడె శంకర్, పెద్దిగారి ఎల్లయ్య, ఉపసర్పంచ్ పూదరి వెంకటేశ్, పంచాయతీ పాలక వర్గ సభ్యులు, మున్నూరుకాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంక్షేమానికి పాటుపడతాం

జమ్మికుంట: ఆర్యవైశ్య సంక్షేమం కోసం పాటుపడుతామని వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ అధ్యక్షుడిగా లెంకలపెల్లి శరత్, వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమల ప్రమాణస్వీకారోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆర్యవైశ్య పేదలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్, క్యాబినెట్ సెక్రెటరీ కేశశ్రీట్టి వంశీకృష్ణ, గవర్నర్ పబ్బ ఆరుణ, అనంతుల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చందారాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ తంగళ్లపెల్లి రాజభాస్కర్, గంప సురేందర్, అక్కినపల్లి శ్రీనివాస్, వాసవి వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు గర్రెపల్లి అరుణ, ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్యలక్ష్మి, మాడిశెట్టి రేవతి, పలువురు పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, ఆర్యవైశ్య క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



తిమ్మాపూర్: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వినోద్‌కుమార్, జీవీఆర్, అనిల్‌గౌడ్, నాయకులు

తిమ్మాపూర్: మండలంలోని మండల మన్నెంపల్లి ఉపసర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొన్నం అనిల్‌గౌడ్ రూపొందించిన 2024 క్యాలెండర్‌ను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డికి క్యాలెండర్లు అందించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ తేలిపోతుందని, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి 45 రోజుల పాలనలో కేవలం ఒక్క హామీ మాత్రమే పూర్తిగా అమలు చేశారన్నారు. ఈ విషయాలను నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రూ.500 గ్యాస్ సిలీండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాంపల్లి శంకర్, నార్ల అశోక్, గుంటి వెంకటేశ్, సుదగోని సదయ్య గౌడ్, దరిపల్లి వేణు కుమార్, గీకురు రమేశ్, బీనపల్లి సంపత్, బూడిద రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ మనుమయ సంఘం...

హుజూరాబాద్: విశ్వకర్మ మనుమయ సంఘం క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు చల్లూరి రఘుచారి మాట్లాడుతూ.. సంఘం సభ్యులు ఐక్యంగా ఉండాలని కోరారు. కార్పొరేషన్ ద్వారా విశ్వకర్మలకు రావాల్సిన నిధులు రావడం లేదని, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

• కేసు నమోదు

జమ్మికుంట: సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ బొర్పటి రమేశ్ తెలిపారు. మున్సిపల్ పరిధి కొత్తపల్లి గ్రామానికి చెందిన మాటేటి నాగేంద్ర మొబైల్‌కు ఈ నెల 6న యాడ్ రూపంలో అమెజాన్ కంపెనీ పేరుతో డబ్బులు వచ్చాయనే లింక్ వచ్చింది. కొంత నగదు చెల్లించాలనడంతో నాగేంద్ర రూ.1.79 లక్షల వరకు చెల్లించాడు. కంపెనీ నుంచి డబ్బులు రాకపోవడంతో మోస పోయానని పోలీసులను ఆశ్రయించాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

• మద్యం పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకొని సీజ్ చేశామని పట్టణ సీఐ బొర్పటి రమేశ్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఓ బెల్టుషాపు నిర్వాహకుడు ఆటోలో అక్రమంగా సుమారు రూ.నలభై ఐదువేలు విలువ చేసే మద్యం తరలిస్తుండగా మండలంలోని విలాసాగర్ గ్రామం వెళ్లే రోడ్డు వద్ద పట్టుకొని, కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

బీజేపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ బండి సంజయ్

జమ్మికుంట: మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఉపసర్పంచ్ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి బీజేపీలో చేరారు. ఆదివారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో శ్రీనివాస్‌రెడ్డి బీజేపీలో క్రియాశీల కార్యకర్తగా, జమ్మికుంట మండల అధ్యక్షుడిగా పని చేశారు. కొన్ని పరిస్థితుల కారణంగా బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాల కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నియజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేశ్, నాయకులు రమేశ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

నియామకం

మానకొండూర్: కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన జడల రమేశ్ ఆదివారం నియామకమయ్యారు. తనను నియమించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, నూతి శ్రీనివాస్, పులి ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, గసికంటి సంపత్, కానిగంటి మల్లీకార్జున్ పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కార్యవర్గం

రామడుగు: రామడుగు పద్మశాలీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భైరీ వీరేశం, ఉపాధ్యక్షులుగా సామల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా వేముల శ్రీనివాస్, కోశాధికారిగా భీమనాతిని రవీందర్, సంయుక్త కార్యదర్శిగా మంచె భూమయ్య, గుడి అధ్యక్షులుగా భీమానాతిని విష్ణు, గౌరవ అధ్యక్షుడిగా వేముల శుభాశేఖర్‌ను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా మహేశ్

ఇల్లందకుంట: ఇల్లందకుంట అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం మాజీ అధ్యక్షుడు శనిగరపు రాము ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. ఇల్లందకుంటకు చెందిన మారెపల్లి మహేశ్‌ను సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ప్రశాంత్, హరిబాబు, శ్రీధర్, కుమార్, గౌతమ్, అంబికా సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం కమిటీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని జూపాక గ్రామంలో రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా రూపురెడ్డి గోవర్ధన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మహేందర్‌రెడ్డి, కార్యదర్శిగా పింగిలి నారాయణరెడ్డి, కోశాధికారిగా నందికొండ నరసింహారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బొద్దిరెడ్డి సమ్మిరెడ్డి, బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, మిల్కూరు మల్లారెడ్డి ఎన్నికయ్యారు. నియామకం పట్ల జిల్లా, మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా శ్రీరాంరెడ్డి

హుజూరాబాద్‌రూరల్: యువజన వ్యవహారాలు, క్రీడల కేంద్ర మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నెహ్రూ యువ కేంద్రం జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా బొత్తలపల్లి గ్రామానికి చెందిన సుంకరి శ్రీరాంరెడ్డి నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. నియామకానికి కృషి చేసిన కేంద్ర మంత్రి నితీశ్‌కుమార్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయం శుద్ధి



రామడుగు: మండల కేంద్రంలోని శ్రీహనుమాన్ దేవాలయాన్ని ఆదివారం బీజేపీ నాయకులు శుద్ధి చేశారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. నాయకులు రవీందర్, అంజిబాబు, ఎల్లయ్య, సత్యనారాయణచారి, గోపాల్‌చారి, వెంకటేష్, క్రిష్ణామాచారి,రాంచెంద్రం, నర్సయ్య పలువురు పాల్గొన్నారు. రుద్రారంలో అయోధ్య రాములోరి అక్షింతల పంపిణీ కార్యక్రమం రామభక్తులు వైభవంగా నిర్వహించారు. నాయకులు నరేంద్రచారి, రాజు, పురుషోత్తం, నాగరాజు, ప్రశాంత్, రవీంద్రచారి పాల్గొన్నారు.





అ'పూర్వ' సమ్మేళనం

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1997–98 పదోతరగతి విద్యార్థులు ఒకచోట కలిసి యోగక్షేమాలను తెలుసుకుంటూ చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యనేర్పిన గురువులు సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, చంద్రయ్య, కాళిదాసును ఘనంగా సన్మానించారు.

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 2001–02 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.